చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

చేవెళ్ల టౌన్, ఆగస్టు 6 : చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన 188 మంది లబ్ధిదారులకు రూ.67లక్షల 50వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాములు, సత్యనారాయణ చారి, నాయకులు రాములు, శేరి రాజు ఉన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించాలి

పార్క్ స్థలంలో మొక్కలను నాటుతున్న మల్ రెడ్డి రాం రెడ్డి, చైర్ పర్సన్ అనురాధ

తుర్కయాంజాల్, ఆగస్టు 6: మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని 4 వార్డులలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి పర్యటించి మున్సిపాలిటీ లో అవసరమైన రోడ్ల ను మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, డీఈ సత్యనారాయణ తో కలిసి పరిశీలించి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కౌన్సిలర్ కవిత, మంగమ్మ లతో కలిసి పార్క్ స్థలంలో మొక్కలను నాటారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళాన్ని అందజేస్తున్న వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్

షాద్ నగర్ టౌన్, ఆగస్టు 6 : ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అందజేసిన రూ. లక్ష విరాళాన్ని మంగళవారం ఆలయ నిర్వాహకులకు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపైనే మురుగునీరు ప్రవాహం

జాపాలలో రోడ్డుపైన ప్రవహిస్తున్న మురుగు నీరు

మంచాల, ఆగస్టు 6: మంచాల మండలం జాపాల గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయం పక్కన రోడ్డు పై మురుగు నీరు ప్రవాహంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పుతున్నప్పటికీ రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తున్న విషయం అధికారులకు తెలియదా అని ప్రజలు తమ ఆసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మంచి చేసిన ఉద్యోగులను ఎప్పటికీ మర్చిపోలేరు

ఇబ్రహీంపట్నం : విధి నిర్వహణలో కష్టపడి పని చేసిన ఉద్యోగులను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని మాజీ ఎంపీపీ కృపేశ్ మాజీ జడ్పీటీసీ మహిపాల్ అన్నారు. ఇబ్రహీంపట్నంలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఇంద్రసేనా రెడ్డి వీడ్కోలు సమావేశం మంగళవారం ఇబ్రహీంపట్నంలో జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ రెడ్డి ఎంఈవో వెంకట్ రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో శాంతశ్రీ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

షాద్ నగర్, ఆగస్టు 6: ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం సుమారు 35 యేండ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి గుర్తు రైలు కింద పడి మృతి చెందాడు. మృతుడి ఒంటిపై తెల్లటి బనియన్, నల్లటి ప్యాంట్ కలిగి ఉన్నాడని తెలిపారు. ఘటనపై కేసు నమోదు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని షాద్ నగర్ సర్కార్‌దవాఖానకు తరలించామని రైల్వే కానిస్టేబుల్ మల్లేష్ తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు స్వల్ప అస్వస్థత

షాద్ నగర్ టౌన్, ఆగస్టు 6: షాద్ నగర్ మున్సిపల్ కార్మికులు మంగళవారం స్వల్ప అస్వస్థత గురయ్యారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు ఎప్పటిలాగే మధ్యాహ్న భోజనాన్ని తెప్పించారు. భోజనం చేసిన అనంతరం స్వల్ప అస్వస్థతకు గురైన పలువురు కార్మికులకు పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన లో వైద్యం అందించారు. కార్మికుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకుంటున్నామని అధికారులు తెలిపారు. పట్టణ పరిశుభ్రత కోసం నిత్యం శ్రమించే కార్మికులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సీఐటీయూ నాయకులు రాజు, శీను నాయక్ డిమాండ్ చేశారు.

సార్ చూపిన బాటలో నడవాలి

చేవెళ్లటౌన్, ఆగస్టు 6 : విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీసీ మాజీ చైర్మన్ వెంకటస్వామి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూధనరెడ్డి, సున్నపు వసంతం, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పీఏసీఎస్ చైర్మన్లు, విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, కృష్ణ గౌడ్, పత్తి సత్యనారాయణ, శర్వలింగం, ఇంద్రసేనారెడ్డి, అశోక్, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, మధుకర్ రెడ్డి, భాస్కర్, అభిలాశ్, అభిషేక్ రెడ్డి, శ్రీనివాస్, జై సింహ రెడ్డి, ప్రకాశ్, హర్షిత్, సత్తయ్య, గణేశ్, బాలరాజు పాల్గొన్నారు.



చేవెళ్లలో..

కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

షాద్‌నగర్‌టౌన్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టీజేఏసీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు టీజేఏసీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణం న్యూ సిటీ కాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, మండల అధ్యక్షుడు, నాయకులతో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు జూపల్లి శంకర్, నర్సింహులు, రామకృష్ణ, నందకిషోర్, అశోక్, శరత్ కృష్ణ, యువకులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ శాఖ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇబ్రహీంపట్నం డివిజన్ డీఈ యాదగిరి, విద్యుత్ శాఖ ఇంజాపూర్ ఏఈ రాములు పాల్గొన్నారు.

మంచాల : మంచాల మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుభాషిని, ఎంపీడీవో బాలశంకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమారాణి పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ మండల కేంద్రంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్‌ల సంఘం రంగారెడ్డి జిల్లా మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సురేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, నాయకులు పెంటయ్య గౌడ్, బాల్ రెడ్డి, శ్రీశైలం, నర్సింహ, అర్జున్, రమేశ్, చందు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల అధికారులు, కొండకల్

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొయినాబాద్ : మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి విశ్వకర్మ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీరాంనగర్ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి. విశ్వకర్మ మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్ చారి, మాజీ అధ్యక్షుడు నరసింహ చారి, కోశాధికారి కృష్ణ మాచారి, ప్రచారకర్యదర్శి శ్రీనివాస చారి, సలహాదారులు రవీందర్ చారి, భాస్కరాచారి పాల్గొన్నారు.

ఆమనగల్లు : ప్రొపెసర్ జయశంకర్ జయంతిని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ దవాఖానాలో వేర్వేరుగా నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కమిషనర్ వసంత ,వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు ప్రభుత్వ దవాఖానా డెంటల్ వైద్యాధికారి జయశ్రీ, వైద్యులు మంజులాదేవి, హెచ్‌ఈవో తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కమిషనర్ వసంత

గద్దర్‌కు ఘన నివాళి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 6: తెలంగాణ పాటకు ప్రపంచవ్యాప్త కీర్తి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రజాసంఘాల రాష్ట్ర నాయకుడు వస్పుల జంగయ్య ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యాక్రమం ఏర్పాటు చేశారు. కార్యాక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని గద్దర్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల రాష్ట్ర నాయకుడు జంగయ్య, ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, వంకేశ్వరం భీమయ్య, రఘురాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గుర్రం కేశవులు, మల్లేపల్లి జగన్, వస్పుల మానయ్య, కృష్ణానాయక్, యాదయ్య, మైసయ్య, నేనావత్ విజయ్ పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తులను అనుమతించొద్దు

ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 6 : రెవెన్యూ కార్యాలయాల్లో ప్రైమేటు వ్యక్తుల ప్రమేయం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, పట్టా మార్పిడీలు తదితర విషయాలతో పాటు డబుల్ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో కూడా రెవన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులను అనుమతించవద్దని అన్నారు. మంచాల, యాచారం ఇతరత్రా మండలాల్లో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయంతో అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని దానిపై విచారణ జరిపిస్తున్నామన్నారు. అలాగే, మంచాల తహసీల్దార్ కార్యాలయంలో కూడా డబుల్ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం పై కూడా విచారణ జరుపుతామన్నారు. ఇక మీదట తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు ఎవరున్నారన్నదానిపై ఆరాతీసి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

డీఐ రాంరెడ్డి పై మర్డర్ కేసు నమోదు చేయాలి

షాద్ నగర్, ఆగస్టు 6: షాద్ నగర్ పట్టణానికి చెందిన దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ రహితంగా కొట్టిన డీఐ రాంరెడ్డి పై మర్డర్ కేసును నమోదు చేయాలని ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం షాద్ నగర్ సర్కార్ దవాఖానలో సునీత ను పరామర్శించి, షాద్ నగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి నిరసనలు తెలిపారు. మహిళను గాయపర్చిన పోలీసులను కఠినంగా శిక్షించాలని, వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు రాఘవేందర్, భిక్షపతి, రహమాన్, రాకేశ్, పలునాయకులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు

జురిడిక్షన్ స్థాయి యథావిధిగా కొనసాగించాలి

ఆమనగల్లు, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో జురిడిక్షన్ స్థాయి రూ.20 లక్షల ఉండగా రూ.10 లక్షలకు తగ్గించటాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చట్టసభలలో చేసిన సవరణనను వెంటనే ఉపసంహరించుకొని యధావిధిగా కొనసాగించాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేసి కందుకూర్ ఆర్డీవో సురాజ్‌కుమార్, మండల తహసీల్దార్ లలితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్, సీనియర్ న్యాయవాదులు యాదిలాల్, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, ట్రెజరర్ మధు, లైబ్రేరియన్ శేఖర్, నాయ్యవాదులు కృష్ణ, మల్లేష్, గణేష్, సంతోష్ కుమార్, దేవేందర్, జగన్‌గౌడ్, సర్దార్, శేఖర్, బిక్యానాయక్, తదితరులు ఉన్నారు.

చేగూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తల్లిపాలలో సమృద్ధిగా పోషకాలు

కడ్తాల్, ఆగస్టు 6: తల్లి అందించే పాలలో అనేక పోషకాలు ఉన్నాయని, ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో గల, అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, శోభారాణి, సంగీత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి

చేగూరు ప్రభుత్వ పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలు

నందిగామ, ఆగస్టు 6: నందిగామ మండలం జంగోనిగూడ పృథ్వి కాలనీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం చేగూరు ప్రభుత్వ పాఠశాలలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, సీడీపీవో నాగమణి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మి, ఏపీఎం యాదగిరి, ప్రవంతి, మాజీ ఎంపీటీసీలు కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, హరినాథ్‌రెడ్డి, నాయకులు దేపల్లి శంకరయ్య, కృష్ణ, నర్సింహ, శ్రీశైలం, రాజేందర్, బుచ్చయ్య, లింగం, రవీందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

షాద్ నగర్ టౌన్, ఆగస్టు 6: షాద్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని 22వ వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్ సరితా యాదగిరి యాదవ్‌తో కలిసి రూ. 25 లక్షల మున్సిపాలిటీ సాధారణ నిధులతో సీసీ రోడ్డు, అంతర్గత మరుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మున్సిపాలిటీని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ విశ్వం, నాయకులు చెన్నయ్య, తిరుపతి రెడ్డి, బాబర్ ఖాన్, శ్రీనివాస్ యాదవ్, రాజేందర్ రెడ్డి, యాదగిరి యాదవ్, రాములు, బస్వం, విజయ్‌కుమార్, శ్రీశైలం గౌడ్, నరసింహులు యాదవ్, ఆలీ,ప్రవీణ్, పైలయ్య, శ్రీధర్, అర్జున్ లక్ష్మణ్, రమేశ్, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, అనురాధ కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

కొత్తూరు : కొత్తూరు మండలంలోని మల్లాపూర్‌కు చెందిన తొమ్మిది మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, బాల్ శివరెడ్డి, గ్రామ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి అంజిరెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

చేవెళ్ల టౌన్, ఆగస్టు 6: విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం చేవెళ్లలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. వంటగదిని పరిశీలించి భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చేవెళ్ల ఆర్ఐ రాజేశ్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చేవెళ్ల రూరల్, ఆగస్టు 6 : చేవెళ్ల మండల పరిధి రామన్నగూడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు, నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్ నగర్ టౌన్, ఆగస్టు 6: షాద్ నగర్ మున్సిపాలిటీ లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బీజెడ్స్, ఎంజెడ్స్, ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్ సీఎస్, బీకాం(సీఏ), బీకాం(జనరల్), బీఏ కోర్సుల్లో ఎస్సీ ఎస్టీ విద్యార్థినులకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7995660881ను సంప్రదించాలన్నారు.

బస్సులను పున: ప్రారంభించాలి

యాచారం, ఆగస్టు 6: కరోనా నుంచి గ్రామీణ ప్రాంతాలకు రద్దు చేసిన బస్సులను పున: ప్రారంభించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ కు మల్కీజ్‌గూడ మాజీ ఉప సర్పంచ్‌నరేష్, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి రవీందర్ గుప్తాలు మంగళవారం ఇబ్రహీంపట్నంలోని ఆర్టీసీ డిపోలో వినతి పత్రం అందజేశారు. మూడు రోజులుగా తాటిపర్తి నుంచి ఉమెన్స్ కాలేజ్ వెళ్లే బస్సును కేవలం ఇబ్రహీంపట్నం వరకు నడుపుతున్నారని, ఆ బస్సును యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు. గతంలో యాచారం-కందుకూర్, ఇబ్రహీంపట్నం-తాటిపర్తి గ్రామలకు ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు, 2:45 గంటలకు, సాయంత్రం 4:30గంటలకు మీర్ ఖాన్ పేట, మేడిపల్లి నైట్ హల్ట్ బస్సు లు పున: ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆదిభట్ల, ఆగస్టు 6: రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కయాంజాల్ లో సోమవారం రాత్రి జరిగింది. ఆదిభట్ల ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం. తుర్కయాంజాల్ పరిధిలోని చెరువు కట్ట కింద ఉన్న శ్రీరంగాపురం కాలనీకి చెందిన జి రేణుక 45 తుర్కయాంజాల్ లోని చిన్న షాపు పెట్టుకొని జీవితం గడిపేది. సోమవారం రాత్రి షాపు నుంచి రోడ్డు దాటి వెళుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కొడుకు సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్సై తెలిపాడు.

ఎస్సీ డిక్లరేషన్‌కు అనుకూలంగా నిధులు కేటాయించాలి

చేవెళ్ల టౌన్, ఆగస్టు 6: ఎస్సీ రిజర్వేషన్ కు అనుకూలంగా నిధులు కేటాయించాలని జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అశోక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేవెళ్లలో జరిగిన ఎస్సీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన ప్రధాన హామీలు అంబేద్కర్ అభయ హస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, షెడ్యూల్ సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునర్ నిర్మాణం నాటి అంశాలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ చేవెళ్ల మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అరేపల్లి అశోక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు ఉన్నారు.

ఆశ వర్కర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

కడ్తాల్, ఆగస్టు 6 : మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హమాలీ సంఘం ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా జ్యోతి, ఉపాధ్యక్షులుగా అనిత, పద్మ, ప్రధాన కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా లావణ్యని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

యువకుడి ఆత్మహత్య

ఆదిభట్ల, ఆగస్టు 6: తండ్రి ఆసుపత్రి పాలై, తనకు ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో మనోవేదనకు గురై ఓ యువకుడు ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం శాంతినగర్ కాలనీలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం నాదర్గుల్ గ్రామం శాంతినగర్ కాలనీకి చెందిన భద్ర మోని సాయి రోహన్ (18)